RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 బుధవారం18 సెప్టెంబర్2024

Digital Edition

# ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి

మన సాక్షి గొంతుక డెస్క్





గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా సాగేలా చూడాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాలను వారు పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.నిమజ్జన ప్రదేశాల్లో అమర్చిన క్రేన్స్ వద్ద పరిస్థితులను ముఖ్యమంత్రి పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బందితో మాట్లాడారు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకునేలా సిబ్బందికి మూడు షిఫ్టుల్లో విధులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం కోసం వచ్చిన భక్తులను పలకరించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి గారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు జీవిహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు ఉన్నారు.

# 30లక్షల లడ్డూ ప్రధాని నరేంద్ర మోదీకి అంకితం

మన సాక్షి గొంతుక డెస్క్



బాలాపూర్ గణపతి లడ్డూ వేలంలో మరోసారిరికార్డు స్థాయి ధర పలికింది. చరిత్రను తిరగరాస్తూ ఈసారి రూ.30లక్షల ఒక వేయికి లడ్డూను దక్కించుకున్నారు బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి. ఈ సందర్భంగా లడ్డూను దేశ ప్రధాని నరేంద్ర మోదీకి అంకితం చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన.. త్వరలో ఢిల్లీకి వెళ్లి పూర్తి లడ్డూను ఆయనకే అందిస్తానని చెప్పారు.వేలం పాట రూ.1116తో ప్రారంభమై.. క్రమంగా పెరుగుతూ.. రూ.30 లక్షల వద్దకు చేరుకుంది. ఆ తర్వాత ఎవరూ వేలం పాట పాడేందుకు ముందుకు రాకపోవడంతో కొలను శంకర్ రెడ్డికే బాలాపూర్ లడ్డూ దక్కింది. గతేడాది కూడా లడ్డూ రూ.27లక్షల పలికిన విషయం తెలిసిందే. దీంతో, గతేడాది కంటే మూడు లక్షల ఒక్క వేయి ఎక్కువ పలికింది.

# ప్రతి ఇంటికి ఇంటర్నెట్

మన సాక్షి గొంతుక డెస్క్



పత్రి గ్రామానికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మీడియా తో మాట్లాడారు. టెలిఫోన్ ప్రతి ఇంట ఉండాలని తీసుకొచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. అలాగే దేశ సమగ్రతలలో కీలకంగా వ్యవహరించిన నాయకుడు నెహ్రూ అని, దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన వీరవనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలకంగా వ్యవహరించిన నాయకురాలు సోనియా గాంధీ భర్త భారతరత్న అవార్డు పొందిన వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే కొంతమంది జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు.మరో మూడు వేల గ్రామాలకు నెట్ సౌకర్యం%ొా% ఫైబర్ నెట్వర్క్ 8000 గ్రామాలకు నెట్వర్క్ అందించామని మంత్రి శ్రీధరాబాబు అన్నారు. మరో 3000 గ్రామాలకు నెట్ వర్క్ చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో మూడు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని నెట్వర్క్ సదుపాయం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. సంగారెడ్డి జిల్లాలో సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు గ్రామం, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా

మన సాక్షి గొంతుక డెస్క్





సీఎం పదవికి కేజీవాల్ రాజీనామా చేశారు.మంగళవారం(సెప్టెంబర్17) సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వీకేసక్సేనా నివాసానికి వెళ్లిన కేజీవాల్ తన రాజీనామాను సమర్పించారు. ఎల్జీని కలిసేందుకు కేజ్రివాల్ వెంట ఆప్ ఆద్మీపార్టీ సీనియర్ నేత మనీష్ సిసోడియా, కాబోయే సీఎం అతిషి, మంత్రులు ఉన్నారు. అతిషిని కొత్త సీఎంగా ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా ఎల్జీకి కేజీవాల్ తెలిపారు.రెండు రోజల క్రితం ఆప్ పార్టీ మీటింగ్లో చెప్పినట్లుగానే కేజీవాల్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. సీఎం పదవికి ఇప్పటికే మంత్రి ఆతిషి పేరును కేజీవాల్ ప్రకటించారు. మంగళవారం జరిగిన ఆప్ ఆద్మీపార్టీ శాసనాసభాపక్షంలోనూ అతిషి పేరును కొత్త సీఎం పదవికి ఆమోదించారు.

రాజీనామా చేసేందుకు ఎల్జీ వద్దకు వెళ్లిన మాజీ సీఎం కేజ్రివాల్తో పాటే కాబోయే సీఎం అతిషి కూడా వెళ్లారు. కేజీవాల్ రాజీనామా సమర్పించిన తర్వాత ఆమె ఎల్జీని కలిశారు. తనను కొత్త సీఎంగా ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని ఆమె ఎల్జీని కోరారు. తనకు ఆప్ ఆద్మీపార్టీ ఎమ్మెల్యేలు మద్దతిస్తూ సంతకం చేసిన పత్రాన్ని ఆమె ఈ సందర్భంగా ఎల్జీకి అందించినట్లు తెలిసింది.

# నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణకు విమోచనం రోజు


మన సాక్షి గొంతుక డెస్క్



తెలంగాణ ప్రజల పోరాట ఫలితమే నిజాం నియంతృత్వ పాలనకు విముక్తి లభించిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేశారు. తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణకు విమోచన లభించిన రోజు నియంతృత్వ నిజాం నుంచి తెలంగాణకు విమోచన లభించిన రోజు అని కిషన్రెడ్డి అన్నారు. వేలాదిమంది తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బలిదానాలు, అనేక త్యాగాల అనంతరం తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.నిజాం రాజకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో పటేల్ పాత్ర సాహొసపెతమైందన్నారు.నిజాం రాజకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో పటేల్ పాత్ర సాహొసపెతమైందన్నారు.నాలుగు ఘట్టాలు ఒకేసారి... లిబరేషన్ డే ఉత్సవాలు, విశ్వకర్మ జయంతి ఉత్సవాలు, వినాయక శ్యోభా యాత్ర ఉత్సవాలు, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఇలా నాలుగు ప్రధాన ఘట్టాలు ఒకేసారి రావడం సంతోషంగా ఉందని అన్నారు.మూడేళ్ళ నుంచి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన వేడుకలు నిర్వహిస్తోందని చెప్పారు.

# తెలంగాణ భవన్లో కేటీఆర్ తెలంగాణ తల్లికి పాలాభిషేకం

మన సాక్షి గొంతుక డెస్క్




జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్లో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లికి పూలవేసి నివాళు లర్పించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్, శాసనమండలిలో విపక్ష నేత మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ కవిత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట.. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టింది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యను ఎకడికక్కడ పార్టీ శ్రేణులు సహా తెలంగాణ వాదులంతా వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్లో కేటీఆర్ తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించారు..ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే తెలంగాణలో రాజీవ్ గాంధీ విగ్రహా స్థాపన చేపట్టారు.నాడు సోనియా గాంధీని బలిదేవత, రాహుల్ గాంధీని ముద్ద పప్పు అని తిట్టారు. వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టారని సీఎం రేవంత్ చెబుతున్నారు. కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ బాధపడుతుంది అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఇక, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశ్రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్, శాసనమండలిలో విపక్ష నేత మధుసూధనాచారి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ కవిత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముత్యంపేట లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుక

**విశ్వ బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుక**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి / మల్యాల**



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట లో విశ్వకర్మ జయంతి సందర్భంగా యువజన విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులు మీతో ఎల్లప్పుడూ మీ జీవితంలోని ప్రతి అడుగులో విజయం మరియు శ్రేయస్సునివ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనగంటి గౌతంరాజ్, పొనగంటి విష్ణువర్ధన్, విరాట్ వర్ధన్, రాఘువేంద్ర, యుగేందర్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను సన్మానించిన రెడ్డి సంఘం నాయకులు

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



జనగాం జిల్లా, బచ్చన్నపేట మండలానికి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మైపాల్ రెడ్డిని బచ్చన్నపేట రెడ్డి సంఘం నాయకులు శాలువలతో సన్మానించి స్వీట్ తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,జిల్లా సలహాదారు నర్రా మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ,కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న ఆలయంలో ఘనంగా సెప్టెంబర్17 ప్రజా పాలన వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి /మల్యాల**



సెప్టెంబరు 17ను పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా వేడుకలు నిర్వహించాలని సూచించిన నేపథ్యంలో మంగళవారం కొండగట్టు అంజన్న ఆలయ కార్యాలయంలో జాతీయ జెండా ను ఈఓ ఎం.రామకృష్ణ రావు అర్చకుల వేద మంత్రాల పూజల అనంతరం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థాన్ నుండి తెలంగాణ విముక్తి కొరకు పాటుపడిన అమరవీరుల పోరాటాలు, త్యాగాల్ని స్మరించుకున్నారు., ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి కొండగట్టు అ%శీ%జన్న ఆలయాన్ని అభివృద్ధి చెందేందుకు దోహదపడాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఏ ఈఓ %%.అంజయ్య ,పర్యవేక్షలు చంద్ర శేఖర్,సునీల్ ,హరిహారానాథ్, సీనియర్ అసిస్టెంట్ లు ఉమా మహేశ్వర్ రావు, చంద్రశేఖర్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ ,ధర్మేందర్, స్థానాచార్యులు కపిందర్ ,ప్రధానార్చకులు జితేందర్,రామకృష్ణ, రాజేశ్వర శర్మ వేదంపండితులు, చిరంజీవి లతో పాటుగా అర్చకులు ఆగమ పాఠశాల విద్యార్థులు, ఏఎసై శ్రీనివాస్ ,పోలీస్ సిబ్బంది , సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జైజై గణేశా జై కొడతా గణేశా జయములివ్వు బొజ్జ గణేశా

**శ్రీ వైకుంఠపురం కాలనీ గణేష్ లడ్డు**

**2,30,000 లక్షలు లడ్డు దక్కించుకున్న గండ్రాతి తిరుపతమ్మ**

**చిన్న లడ్డు ను 1,16,000/- లకు కైవసం చేసుకున్న గంగాపురం భాస్కర్ రెడ్డి**

**లంబోదరుడి కరుణాకటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా యుండాలి**

**శ్రీ వైకుంఠపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణ గౌడ్**



**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని పట్టణ వ్యాపితంగా లంబోదరుడి పూజలు అట్టహాసంగా జరుగుతున్నాయి. బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని మండపాల ముందు ఆటపాటలతో అలరిస్తున్నారు. కాలనీ మండపాల వద్దకు చేరి విఘ్నాలు తొలగించమంటూ విఘ్నేశ్వరుడిని వేడుకుంటున్నారు. పార్వతి తనయుడికి ఇష్టమైన ప్రత్యేక వంటకాలతో నిమజ్జనం కోసం వచ్చిన భక్తులకు నైవేద్యం సమర్పిస్తున్నారు. నవరాత్రులు ముగింపు దశకు చేరుకున్న వేళ ఎక్కడికక్కడ మండపాల నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని బడంగ్పేట్ మున్సిపాలిటీలోని శ్రీ వైకుంఠపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, నవరాత్రి ఉత్సవాలు, పూజలు చేసినటువంటి వినాయకుని దివ్య ప్రసాదం పెద్ద లడ్డు వేలం పాటలో రూపాయలు 2,30,000/- లకు కైవసం చేసుకున్న గండ్రాతి తిరుపతమ్మ, (సురేందర్ కుమార్ వారి అమ్మ,చిన్న లడ్డు వేలం పాటలో రూపాయలు 1,16,000/- లకు కైవసం చేసుకున్న గంగాపురం భాస్కర్ రెడ్డి, శ్రీ వైకుంఠపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. లంబోదరుడి కరుణాకటాక్షాలు ప్రజలకు ఉండాలని ఎల్లవేళలా సుఖశాంతులతో జీవించాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రుల సందర్భంగా సహకరించిన ప్రజలకు నాయకులకు మహిళలకు పిల్లలకు పెద్దలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. భారీ వేలంపాటలో లడ్డు దక్కించుకున్న గండ్రాతి తిరుపతమ్మ,,సురేందర్ కుమార్ వారి అమ్మ,గంగాపురం భాస్కర్ రెడ్డి,ను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమడపురం కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణారావు ,రవీందర్ రెడ్డి ,కోశాధికారి ఆంజనేయులు ,అసోసియేషన్ సలహాదారులు భాస్కర్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి ,చందు,ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ ,కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ఆలయాల్లో సేవా కార్యక్రమం

**ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 100 ఏళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలి... గంగిశెట్టి రాజేశం**





**మన సాక్షి గొంతుక ప్రతినిధి / మల్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 74 వ జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు ప్రజా సేవా చేయాలని సంకల్పిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విరాభిమాని, భారతీయ జనతా పార్టీ కార్యకర్త గంగిశెట్టి రాజేశం మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఎల్లమ్మ ఆలయం పరిసరాలను,పిచ్చి మొక్కలను తీసివేసి శుభ్రం చేసి ప్రధాని పై అభిమానం చాటుకున్నాడు. రాజేశం ను పలువురు అభినందించారు.

భారతదేశ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగాం పట్టణంలోని 27 వార్డులోని సీపీఎస్ స్కూల్లో పిల్లలచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ మన ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ పడితే అక్కడ చిత్త వేయకూడదని మీ ఇంటి చుట్టుపక్కల వాళ్ళను కూడా చెత్త వేయొద్దని తెలపాలని మున్సిపల్ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు చెత్త బండిలో వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అంజయ్య,సిపిఎస్ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదిరులు పాల్గొన్నారు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

# పెంబర్తి గ్రామ యువ రెడ్డి నూతన కమిటీ ఎన్నిక

**కమిటీ అధ్యక్షులుగా ఎడ్ల నరేష్ రెడ్డి ఎన్నిక**

**ఉపాధ్యక్షులుగా ఆవుల ప్రశాంత్ రెడ్డి ఎన్నిక**








**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన యువ రెడ్డి నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది.కమిటీ అధ్యక్షులుగా ఎడ్ల నరేష్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఆవుల ప్రశాంత్ రెడ్డి,గౌరవ అధ్యక్షులుగా చెట్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆవులప్రదీప్ రెడ్డి, కోశాధికారి గా సారబుడ్ల మధుసూదన్ రెడ్డి,ముఖ్య సలహాదారులుగా నిమ్మతి వినోద్ రెడ్డి,పాశం సంపత్ రెడ్డి,పాశం చంద్ర రెడ్డి,చల్ల ప్రవీణ్ రెడ్డి,పోల పెల్లి తిరుమలరెడ్డి,నిమ్మతి అజయ రెడ్డి,శమకూర శ్రవణ్ రెడ్డి,చల్ల నవీన్ రెడ్డి,శమకూర భారత్ రెడ్డి లను ఎన్నుకున్నారు.నూతన కమిటీకి పలువురు గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# నిమజ్జన భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**





పట్టణంలో ఆర్టీసీ చౌరస్తాలో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనగామ ఏసిపి పార్థసారధి విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ పట్టణ కేంద్రంలో గత మూడు సంవత్సరాల నుండి హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా వారి సొంత డబ్బులతో వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు దాహార్తి తీర్చేందుకు వాటర్ బాటిల్ పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని వారు అభినందించారు. ఈ కార్యక్రమం చేపడుతున్న మహమ్మద్ యాకూబ్ పాషా ను విశ్వహిందూ పరిషత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్మాయిల్,మైనార్టీ నాయకులు సలీం,ఏక్ మినార్ మక్కా మసీద్ అధ్యక్షులు జమాల్ షరీఫ్,టీఎస్ మీసా జిల్లా అధ్యక్షులు అంకుష్ షావలి,ఆర్టీసీ కాలనీ ముస్లిం యువజన నాయకులు మహమ్మద్ ఆజాం,అక్బర్,ఇమ్రాన్,ఆసిఫ్,అజీజ్,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం కులమతాలకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ఆస్నాద్ ఎంఎల్ హెచ్పీ ఉమారాణి**



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 17. (చెన్నూర్)**

విషజ్వరాలు విపరీతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆస్నాద్ ఎంఎల్ హెచ్పీ ఉమారాణి సూచించారు. ఈ సందర్భంలో మంగళవారం రోజున ఆస్నాద్ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దోమ కాటుతోనే విషజ్వరాలు ప్రభలే అవకాశాలు అధికంగా ఉన్నాయని, దోమల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని ఆమె సూచించారు. అనారోగ్యం భారిన పడిన వారెవరైనా ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ప్రయివేటు ఆసుపత్రుల్లో లేని అత్యధునిక వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, సమీప పల్లె దావఖానాలో అందుబాటులో ఉన్నాయని, అనారోగ్య సమయంలో ఆందోళన చెందకుండా తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఉమారాణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో జగదీశ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పరామర్శ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో బాదం లక్ష్మయ్య అనారోగ్య కారణంగా చనిపోయిన సందర్భంగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ఆధ్వర్యంలో తమ్మడపల్లి గ్రామ శాఖ తరపున వారి కుటుంబాన్ని పరామర్శించారు ఆ కుటుంబానికి అండగా ఉంటాను తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు, కాశిరెడ్డి శ్రీనివాస్ ,సానికే రాజు, మేకల రమేష్, దొమ్మాట చందు, అబ్బసాని కుమార్, దొమ్మాట సిద్ధులు, గోలకొండ నాగరాజు, గోలకొండ రాజయ్య, బెల్లంకొండ మహేందర్ ,దొమ్మాట సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ లకు ఆర్థిక చేయూత-మబ్బు పరశురాం

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**





లింఘాల ఘనపురం మండలంలోని కళ్ళెం గ్రామంలో యూత్ అసోసియేషన్స్ అభివృద్ధికి దళిత రత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురాం గారు ఆర్థిక విరాళంగా జై భీమ్ ఫౌండేషన్ యూత్ అసోసియేషన్ కి 10,000/- (పది వేలు) మరియు స్నేహ యూత్ అసోసియేషన్ కి 5,000/- అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ గ్రామ మరియు విద్యా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,యువత సరైన మార్గంలో నడవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పై నుండి పడిన

# వ్యక్తిని పరామర్శించిన తాజా మాజీ సర్పంచ్



సెప్టెంబర్17 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గత పది రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి కింద పడి గాయాలపాలై హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన బత్తిని మల్లయ్య గౌడ్ ని తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి పరామర్శించారు,ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు,వైద్యుల సూచనల మేరకు మందులు వేసుకుంటూ మంచి ఆహారం తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం చిత్రపటం అందించిన కాంగ్రెస్ నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ యువ నాయకులు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బచ్చన్నపేట యూత్ టౌన్ అధ్యక్షులు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని బహుకరించారు,ఈ కార్యక్రమంలో కంటెం కర్ణాకర్, నరేష్, మచ్చ సందీప్ కుమార్,అజయ్,భాస్కర్, అందె సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో బాంబుల కళకళం

**- బాంబులు వినియోగించి శనిగకుంట మత్తడి పేల్చివేసిన దుండగులు**

**- భయాందోళనలో రైతులు, స్థానికులు**



**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 17. (చెన్నూరు)**

బాంబులు వినియోగించి చెన్నూరు పట్టణంలోని శనిగకుంట మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు పేల్చివేసిన ఘటన స్థానికంగా దుమారం లేపింది. సోమవారం రోజున రాత్రి సమయాన్ని అదనుగా భావించి, మత్తడి కాంక్రీట్ నిర్మాణాన్ని బాంబులు అమర్చి పేల్చి వేయగా స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైడ్రా నేపథ్యంలో చెన్నూరు పరిధిలోని చెరువుల సర్వేకు అధికారులు ఆదేశించగా, మత్తడిని కూల్చేందుకు గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ప్రయత్నించగా కొంతమేరకు మాత్రమే పగుల గొట్టారని, అప్పుడు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా నేడు చెరువు మత్తడిని పూర్తిగా లేకుండా చేసేందుకు బాంబులు వినియోగించి పేల్చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మత్తడి పేల్చివేతకు బాంబులు వినియోగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు, జాలర్లు, స్థానికులు కోరుతున్నారు. విషయం తెలిసిన ఇరిగేషన్ ఈఈ విష్ణు ప్రసాద్, డీఈ వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకొని, బాంబులు అమర్చి మత్తడి కాంక్రీట్ నిర్మాణాన్ని పేల్చివేసినట్లుగా గుర్తించి పోలీసులకు పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవీందర్ పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**



రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు మల్యాల మండల పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి మద్రి పెల్లి స్వాతిక ఎంపిక అయినట్లు హెచ్ఎం నీరజ తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లా మెట్ పెల్లి పట్టణం లోని వివేకానంద స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ట్రైత్లన్ విభాగం లో లాంగ్ జంప్,షాట్ పుట్ మరియు 60 మీటర్ల పరుగు పందెం లో ప్రథమ స్థానం సాధించి 10 వ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనది. ఈ నెల 19,20 తేది ల లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ లో జరిగే సౌత్ జోన్ పోటీల్లో పాల్గొటున్నట్లు ఆమె తెలిపారు. స్వాతిక ను ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు మరియు ఉపాధ్యాయుని,ఉపాద్యాయులు అభినందించా

# యెన్కెపల్లి మహా గణపతి లడ్డు 7 లక్షల 71 వెయ్యికి గణేష్ లడ్డుని కైవసం చేసుకున్న కావలి సుభాష్ ముదిరాజ్

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

## వెళ్లి రావయ్య గణపయ్య





యెన్కెపల్లి 1974 నుండి 2024 వరకి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.

**ఊరురా ఊరురా గల్లి గల్లి బస్తీ బస్తీ పూజలు అందుకున్న గణనాథుడు**

**కన్నుల పండుగగా ఏకదంతుడి శోభాయాత్ర**

**ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రులు**

**పెద్దల మాట జగదాటమ్**

**ఆతరం పెద్దల అడుగుజాడల్లో ఈతరం యువత**

**మన సాక్షి గొంతుక మొయినాబాద్ రూరల్**

సెప్టెంబర్ 17 గ్రామంలో గ్రామ పెద్దల మాట మా పెద్దలు ఆనాటి నుండి ఈనాటి వరకి ఐక్యమత్యంగా ఒకేరోజు నిమజ్జనం చేస్తారు.అని యెన్కెపల్లి గ్రామస్తులు తెలియజేశారు. లడ్డు వేలం అనుబంధ గ్రామం జీవన్ గూడ లడ్డు 4 లక్షల 10 వెయ్యిల 500. ముదిరాజ్ సంగం ప్రైమరీ స్కూల్ దగ్గర గణపతి లడ్డు కావలి నవీన్ 1 లక్ష 30 వెయ్యిల. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉషోదయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమర్జనం పోలీసుల సహకారంతో ప్రశాంతంగా ముగిసింది గణేశుడి నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవచనియ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు కూడా ఎప్పటికప్పుడు గణేష్ మండపాల నిర్వాహకులకు అందించారు. మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం భద్ర పద మాసంలో ప్రారంభమయ్యే గణేశ ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఏకదంతుడికి ఇష్టమైన పుష్పాలతో అలంకరించి పళ్ళతోపాటు అనేక రకాల పిండి వంటలను తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ ఏడాది గణపతి నవరాత్రులను భక్తులు సంతోషంతో ఆనందంగా జరుపుకున్నారు. ఇష్ట దేవుడిని ప్రతిరోజు పూజిస్తూ గణేశుడికి ఇష్టమైన నైవేద్యాన్ని రోజు కొకటి సమర్పిస్తూ భజన కార్యక్రమంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రులను భక్తులు మహా ఆనందంగా జరుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు భాగంగా పది రోజులుగా పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి బయలుదేరారు. ఏకదంతుడి శోభయాత్రను భక్తులు ఆనందంగా వెళ్లి రావయ్య గణపయ్య మళ్ళీ రావయ్యా గణపయ్య అంటూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా అహ్లాదకరంగా జరుపుకొని వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరుపుకోవడంతో ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.



